అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు

ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకే అధిక ప్రాధాన్యత
ప్రముఖుల దర్శనాలు సోమవారం నాడే పూర్తికి చర్యలు
డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాన సంబరాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించాలని, సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనే ఉద్దేశంతోనే ఉత్సవాల నిర్వహణలో చొరవ చూపిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛందసంస్థల మధ్య సమన్వయానికి కృషి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుంచి, సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఉద్దేశ్యంతోనే ప్రముఖులను సోమవారంనాడే దర్శనాలు పూర్తిచేసుకోవాలని కోరుతున్నట్టు చెప్పారు. తాను కూడా సోమవారం నాడే దర్శనం చేసుకుంటానని, ఇతరులను కూడా సోమవారం నాడే దర్శనాలు చేసుకోవాలని కోరుతున్నట్టు పేర్కొన్నారు. పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవ జాతర ఏర్పాట్లను పరిశీలించే నిమిత్తం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శనివారం ఆలయం పరిసర ప్రాంతాలను పరిశీలించి రెవిన్యూ, దేవాదాయ, పోలీసు అధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. సాధారణ భక్తుల దర్శనాలకు వీలుగా మంగళవారం నాడు ప్రముఖుల తాకిడి లేకుండా చూసేందుకే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆలయంలోకి భక్తులు క్యూలైన్ల ద్వారా ప్రవేశం దర్శనానంతరం తిరిగి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ప్రముఖులు ఆలయంలోకి ప్రవేశించే ద్వారం వద్ద ఏర్పాట్లు, ఈ మార్గంలో ప్రవేశాలు నియంత్రించేందుకు చేస్తున్న ఏర్పాట్లపై ఆలయ అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ ఏడాది అధికంగా భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తారని భావిస్తున్నట్టు చెప్పారు. దీనిని దృష్టిలో వుంచుకొని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. క్యూలైన్లలో నిల్చొనే వారికి తగిన నీడ కల్పించడంతోపాటు భక్తులకు తాగునీరు, మజ్జిగ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. పండుగలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను కోరామన్నారు. ఉత్సవాల కోసం మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరాన్ని సుందరీకరణ చేశామని, ప్రతి జంక్షన్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మూడు రోజుల పండగ కోసం వచ్చేవారికోసం మెగా మ్యూజికల్ నైట్, ఆనందోబ్రహ్మ వంటి వినోద కార్యక్రమాలు 13 వేదికల్లో ఏర్పాటు చేశామని, షాపింగ్ చేసేవారి కోసం అఖిల భారత డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 200 స్టాల్స్ వివిధ రాష్ట్రాల నుంచి ఏర్పాటవుతున్నాయని చెప్పారు. ఆలయ అభివృద్ధి కోసం వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ షాపులను ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, దీనివల్ల ఆలయాన్ని విస్తరించి క్యూలైన్లను అదనంగా ఏర్పాటుచేసే అవకాశం ఏర్పడిందన్నారు. పండుగ బాగా జరగాలన్నదే అందరి ఆలోచనగా వుందన్నారు. ఇందులో రాజకీయాలకు తావులేదని, తమ స్వార్థం ఏమీలేదని స్పష్టం చేశారు. నిర్ణీత సమయానికి సిరిమాను జాతర పూర్తయ్యేలా సహకరించాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్టు తెలిపారు. ఈ పర్యటనలో పైడితల్లి అమ్మవారి ఆలయ ఇ.ఓ. సుధారాణి, మునిసిపల్ కమిషనర్ శ్రీరాములు నాయుడు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, డి.ఎస్.పి. గోవిందరావు, ట్రాఫిక్ డి.ఎస్.పి విశ్వనాథ్, తహశీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం 3 గంటలకే సిరిమాను రథం ప్రారంభం కావాలి

భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఉత్సవాలు నిర్వహించాలి
ఆర్డీవో సూర్యకళ

విశాలాంధ్ర-విజయనగరం: శ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను రథం మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకే ప్రారంభించేలా చూడాలని ఆర్.డి.ఓ సూర్య కళ తెలిపారు. గత ఏడాది ఆలస్యం అయిందని, ఈ ఏడాది సమయపాలన పాటించాలని, ముందుగానే అవసరమగు సామగ్రిని, కార్యకర్తలని సిద్ధం చేయాలనీ అన్నారు. శనివారం ఆర్.డి.ఓ కార్యాలయంలో అమ్మవారి ఉత్సవాల నిర్వహణ, సిరిమాను రథం, పాలధార, బేస్తవారి వల, అంజలి రథం తదితర రథాల నిర్వహణ పై సంబంధిత అధికారులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ రథాలన్నీ 11 గంటలకే ప్రారంభం కావాలని, దరి పొడుగునా భక్తుల పూజలు, మొక్కులు తీర్చుకుంటారని, వారి ఆనవాయితీలను పాటిస్తూనే సమయానికి కదిలేలా చూడాలని అన్నారు. మధ్యాహ్నం 12 గంటలకే అమ్మవారి గుడి వద్ద సిద్ధంగా ఉన్న రథాలన్నీ చేరుకోవా లన్నారు. ఒక్కో కార్యక్రమానికి, ఒక్కో రథానికి తహసిల్దార్లను, పోలీస్ , దేవాలయ సిబ్బందిని ఇంచార్జ్ గా నియమించారు. సిరిమాను ఉత్సవంలో అటవీ, పోలీస్, రెవిన్యూ శాఖల వారు సమన్వయంగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ చూడాలన్నారు. ముఖ్యంగా భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా వారికీ అనుమతిస్తునే ట్రాఫిక్ ను నియంత్రించి సమయానికి చేరుకోవాలని తెలిపారు. ప్రతి రథం వద్ద ముందస్తుగా అనుమతించిన వారు తప్ప ఇతరులకు చోటు ఉండకూడదని, టి షర్టు లు, ఐ.డి కార్డు లు వేదిక వారీగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. తహసిల్దార్లు ఎక్కడ పూజా పద్ధతులకు, పూజా విధానాలకు విఘాతం కలగకుండా ప్రశాంతంగా పద్ధతి ప్రకారంగా జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో పైడితల్లి దేవాలయం ఈ.ఓ సుధా రాణి, పూజారి బంటుపల్లి వెంకటరావు, పోలీస్, రెవిన్యూ అధికారులు, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయ నగరం ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా శనివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ జంక్షన్ నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్, బాలాజీ జంక్షన్, కోట, మూడు లాంతర్లు, గంటస్థంభం మీదుగా రాజీవ్ క్రీడా మైదానం వరకు ఈ ర్యాలీ జరిగింది. ర్యాలీని కలెక్టరేట్ వద్ద సెట్విజ్ సిఇఓ రామ్ గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడా పోటీల్లో భాగంగా ఐదు కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పదిమందికి ప్రోత్సాహక బహుమతులు కూడా అందిస్తామని, వీటిలో ఐదు ప్రోత్సాహక బహుమతులను బాలికలకు కేటాయించామని తెలిపారు. ఈ పోటీలో బాలబాలికలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

నివాళులర్పించిన కలెక్టర్, జెసి

విశాలాంధ్ర-విజయనగరం : మహర్షి వాల్మీకి జయంతి శనివారం ఘనంగా జరిగింది. కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా బిసి సంక్షేమశాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో, వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి అనిత మాట్లాడుతూ, రామాయణం వంటి మహా గ్రంథాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి చిరస్మరణీయులని కొనియాడారు. రామాయణం మన జీవన విధానానికి ఒక మార్గమని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ధర్మమే గెలుస్తుందని చెప్పడానికి రామాయణం ఒక నిదర్శనమని అన్నారు. నేటి తరంలో పుస్తక పఠనం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు రామాయణం, మహాభారతం లాంటి గొప్ప గ్రంథాలను, వారికి అర్థమయ్యే భాషలో అందించాల్సిన అవసరం ఉందన్నారు. బిసి హాస్టళ్ల విద్యార్థులకు ఇలాంటి పుస్తకాలను సరఫరా చేయాలని సూచించారు. ఇలాంటి గొప్ప గ్రంథాలను చదవడం ద్వారా మంచి చెడుల విచక్షణ కలుగుతుందని డిఆర్‌ఓ అన్నారు. జిల్లా బిసి సంక్షేమాధికారి యశోధనరావు, బోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పువ్వల వెంకటరావు మాట్లాడుతూ, వాల్మీకి చరిత్రను, అతని గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో రెడ్డిక సంక్షేమ సంఘం డైరెక్టర్ భాస్కరరెడ్డి, ఎబిసిడబ్ల్యూఓలు శ్యామలాకుమారి, రాజులమ్మ, బిసి వసతిగృహ సంక్షేమాధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సుందరాడ లో అట్రాసిట్ కేసు పరిశీలిస్తున్న డీఎస్పీ



విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో బొబ్బిలి డిఎస్పి శ్రీధర్ శనివారం సుందరాడ గ్రామాన్ని సందర్శించి ఓ అట్రాసిటీ కేసు విషయమై దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ చేపట్టి ప్రత్యక్ష సాక్షుల్ని విచారించి జరిగిన విషయం తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సుందరాడ గ్రామ ప్రజలతో వివేకమై శాంతిభద్రతకు విఘాతం కలిగించే చర్యలు చేపట్టవద్దని అందరూ సామరస్యంగా మెలగాలని తెలియపరిచారు. అలాగే గ్రామంలో కుల మత భేదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో సహజీవనం సాగించాలని గ్రామస్తులకు ఈ పరిశీలనలో డీఎస్పీ వివరించారు. ఈ విచారణ లో డీఎస్పీ శ్రీధర్ తో పాటు తెర్లాం ఎస్ ఐ రమేష్ నాయుడు తన శిబ్బంది పాల్గొన్నారని ఎస్ఐ తెలిపారు.

నెల్లిమర్ల నియోజకవర్గంలో మహిళా ఓటర్లే అధికం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఎన్నికల కమిషన్ వెల్లడించిన వివరాలు ప్రకారం నెల్లిమర్ల నియోజకవర్గంలో మహిళ ఓటర్లే అధికంగా ఉన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ వెల్లడించిన వివరాలు ప్రకారం 27.10.2023 నాటికి మొత్తం ఓటర్లు 2,08,402 మంది ఉండగా వీరిలో పురుష ఓటర్లు 103343 ఉండగా మహిళ ఓటర్లు 105054 మంది ఉన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో పురుషులు కంటే మహిళ ఓటర్లు 1711 మంది అధికంగా ఉన్నారు. దర్డ్ జెండర్ ఓటర్లు 5 గురు ఉన్నారు.

గెలుపే మన అజెండా : కోళ్ల

విశాలాంధ్ర-కొత్తవలస: వచ్చే ఎన్నికల్లో గెలుపే ఎజెండాగా అందరం కలసి పనిచేయాలని ఎస్.కోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పార్టీ శ్రేనులకు పిలుపునిచ్చారు. శనివారం కొత్తవలసలో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె ప్రసంగించారు. చంద్రబాబు విడుదల, ఓట్ల పరిశీలన, జనసేనతో కలసి ముందుకు సాగడం వంటి అంశాలను నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. భువనేశ్వరి తలపెట్టిన నిజం గెలవాలి కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలన్నారు. చంద్రబాబు ఆరోగ్యంగా వెంటనే విడుదల అవ్వాలని దుర్గాదేవికి పూజలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో కలసి దేవి గుడివద్దనుండి ఆర్టీసి కాంప్లెక్స్ వరుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఛౌదరిబాబు, కెబిఎ రాంప్రసాద్, ఐదు మండలాల నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అతివృష్టి కారణంగా రైతులకు ఇబ్బందులు

విశాలాంధ్ర-గజపతినగరం: అతి వృష్టి కారణంగా ఈ ఏడాది తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని ముఖ్యంగా రాయలసీమ తో పాటు ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత దారుణంగా కరువు ఛాయలు ఏర్పడ్డాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి పురం అప్పారావు ఆధ్వర్యంలో శనివారం గజపతినగరం మం దలంలోని గంగ చోళ్ళ పెంట గ్రామం సచివాలయ కార్యదర్శికి మెమరాండం సమర్పించారు ఈ మెమొరాండంలో వ్యవసాయ కూలీలు పేదల కుటుంబాలకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ తో పాటు నెలకు 35 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని పలు డిమాండ్లలో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో లావేటి ఎల్లమ్మ గొప్ప సింహాచలం గొప్ప అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన బాటపట్టిన ఆక్సైడ్ ప్లాంట్ కార్మికులు

వాహనాలను అడ్డుకునేందుకు యత్నం
పోలీసుల చొరవతో చర్చలకు శ్రీకారం

విశాలాంధ్ర-గరివిడి: గరివిడిలోని డి.ఎఫ్.ఎన్ లోని రాధిక మెటల్ అండ్ మినరల్స్ సంస్థకు చెందిన ఆక్సైడ్ ప్లాంట్ మూసివేత నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, కార్మికులు ఆందోళన బాట పట్టారు. కొద్దిరోజులుగా ఆక్సైడ్ ప్లాంట్ పనులు నిలిపివేసి, ఇక్కడి కార్మికులకు పని దినాలను తగ్గిస్తూ రావడమే కాకుండా వేతనాలు పెంచాలని కోరడంతో, పూర్తిగా కార్మికులను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. గత 20 రోజులుగా పరిశ్రమ వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టిన కార్మికులు శనివారం సంస్థకు చెందిన లారీలు ఇతర వాహనాలను అడ్డుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. స్థానిక ఎస్సై దామోదర్ ఇటు కార్మికులతో యాజమాన్య ప్రతినిధులతోనూ మాట్లాడి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని కార్మికులకు సూచించడంతో వాహనాలను విడిచిపెట్టారు. సమస్య చర్చ ద్వారా పరిష్కారం అయ్యేంతవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని సిఐటియు కార్మిక సంఘం ప్రతినిధి అంబల్ల గౌరీ నాయుడు కార్మిక సమావేశంలో తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలకు ఎమ్మెల్యే శంబంగి వంట సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం కొమటిపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యా హ్న భోజనం తయారీ కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన వంట సామగ్రిని శనివారం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు చేతులు మీదుగా పాఠశాల సిబ్బందికి పంపిణీ చేశారు. విద్యా విధానంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంస్కరణలు తీసుకొచ్చి విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. విద్యార్థులుకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అక్కడ సిబ్బందికి సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, పిఎసిఎస్ అధ్యక్షులు వంగపండు శ్రీరాములు నాయుడు, గొట్టాపు సూర్యనారాయణ, గొట్టాపు అప్పారావు, వెలమల సింహాచలం, వైసీపీ నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల రేషన్‌లో కందిపప్పు పంపిణీ కష్టమే..!

-సగం కార్డులకే డిడిలు తీయాలని డీలర్లకు ఆదేశాలు - డీలర్లు వెనుకంజ

విశాలాంధ్ర-జామి: ప్రతీ నెలా ప్రభుత్వం నిత్యవసర వస్తువులను రేషన్ డిపోల ద్వారా చేస్తున్న పంపిణీలో భాగంగా కందిపప్పును గతకొద్ది నెలలుగా సరఫరా చేయడం లేదు. అయితే ఈనెల కందిపప్పును పంపిణీ చేస్తామని ప్రకటనలు చేసినప్పటికీ అమలుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈనెల కూడా కందిపప్పును పంపిణీ చేసే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పటికే జిల్లాలోని రేషన్ డీలర్లుకు అధికారులు సగం కార్డులకు డిడిలు తీయాలని ఆదేశాలు జారీ చేసారు. కానీ గోదాములకు మాత్రం అనుకున్న కందిపప్పు నిల్వలు ఇప్పటి వరకు చేరకపోవడంతో సగం కూడా వస్తాయని డీలర్లు నమ్మడం లేదు. చివరకు అత్యవసరమైన పంచాయతీలకు మాత్రమే సరఫరా చేయాలని, తమకు వద్దని డీలర్లే అధికారులను బతిఇలాడుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు ధర ఆకాశాన్ని అంటుకుంది. మార్కెట్లో 150రూ. వరకు ధర పలుకుతోంది. ఈసమయంలో కేవలం 60,70లకే ఇచ్చే రేషన్ కందిపప్పును వినియోగదారులు వదిలేందుకు సిద్ధంగా లేరు. ఈనేపథ్యంలో గ్రామాలలో వారినుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని డీలర్లు ఆందోళన చెందుతున్నారు. ఇక కొద్దిగా గోదాములకు వచ్చిన కందిపప్పును పరిశీలన చేసిన పలువురు డీలర్లు లేత కందిపప్పు వచ్చిందని గుర్తించి బాబోయ్ అంటూ డిడిలు తీసేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఈ అంశాలను పరిశీలన చేస్తే ఈనెలా రేషన్ కందిపప్పు కార్డుదారులకు అందదని అనుమానాలు వ్యక్తం మవుతున్నాయి.

వచ్చే నెల 30లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-వేపాడ: లబ్ధిదారులు వచ్చే నెల30వ తేదీ లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని సోంపురం గ్రామంలో శనివారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇళ్ల నిర్మాణాలను గడువు లోగా పూర్తి చేయకుంటే రద్దు చేసే అవకాశం ఉందన్నారు. అలాగే లబ్ధిదారులు తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి సమస్యలున్నా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీడీఓ పట్నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ, మండల పంచాయతీ విస్తరణ అధికారిణి ఉమా, హౌసింగ్ ఏ ఈ గంటా అప్పలనాయుడు, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ దేవి, ఏపీఓ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లాలో 7,705,25 మంది ఓటర్లు : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో 7,705,25 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఓటరు జాబితా ముసాయిదా ప్రచురణ ప్రతిని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 7,705,25 మంది ఓటర్లు ఉండగా అందులో పాలకొండ (ఎస్.టి) నియోజక వర్గంలో 95,500 మంది పురుషులు, 1,00,495 మంది మహిళలు, 12 మంది థర్డ్ జెండర్ వెరసి 1,96,007 మంది ఓటర్లు., కురుపాం(ఎస్.టి) నియోజక వర్గంలో 92,084 మంది పురుషులు, 97288 మంది మహిళలు, 39 మంది థర్డ్ జెండర్ వెరసి 1,89,411 మంది ఓటర్లు., పార్వతీ పురం (ఎస్.సి) నియోజక వర్గంలో 91,987 మంది పురుషులు, 94858 మంది మహిళలు, 11 మంది థర్డ్ జెండర్ వెరసి 1,86,856 మంది ఓటర్లు., సాలూరు (ఎస్.టి) నియోజక వర్గంలో 96649 మంది పురుషులు, 1,01,599 మంది మహిళలు, 3 థర్డ్ జెండర్ వెరసి 1,98,251 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. ముసాయిదా ఓటరు జాబితాపై క్లైములు, అభ్యంతరాలను అక్టోబర్ 27 నుండి డిసెంబరు 9 వరకు స్వీకరిస్తారు. డిసెంబరు 26 నాటికి వాటిని పరిష్కరించడం జరుగు తుందని, 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణ సిద్ధం అవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబరు 4,5 తేదీలు., డిసెంబరు 2,3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం రోజుల్లో పోలింగ్ కేంద్రాలు వద్ద బూత్ స్థాయి అధికారులు ఉంటారని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు వద్ద ఫారం-6, ఫారం-7, ఫారం-8 అందుబాటు లో ఉంటాయని చెప్పారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి అన్ని ప్రక్రియలు పూర్తి చేసి 2024 జనవరి 5న తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి టి.వి రమణ, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి పి. రాజశేఖర్, వైఎస్‌అర్ సిపి పార్టీ ప్రతినిధి కె. వెంకటనాయుడు, లోక్ సత్తా పార్టీ ప్రతినిధి కె. పాపారావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి.రవికుమార్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు రవికుమార్ పాల్గొన్నారు.

పట్టణంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పురపాలక సంఘంలోని 30 వార్డులలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని 30 వార్డుల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గత నాలుగున్నర పరిపాలన కాలంలో 99 శాతం హామీలను నెరవేర్చడమే కాకుండా ప్రతి ఒక్క కార్మికునికి కూడా సంక్షేమ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మనదని అదేవిధంగా మరికొద్ది నెలలో సాధారణ ఎన్నికలు విచ్చేస్తున్న సందర్భంగా పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత విజయవంతం చేయడంలో బాగంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వాలలో ఎన్నడు జరగని అభివృద్ధి మన ప్రభుత్వం వచ్చాక చేపట్టడం జరిగిందని ప్రతి వార్డులో కూడా మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందజేసిన ఏకైక ప్రభుత్వం మనదని తెలుపుతూ రానున్న ఎన్నికల్లో మన పార్వతీపురం పురపాలక సంఘం నుంచి పెద్ద ఎత్తున సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డికి పూర్తి మద్దతును అందించే బాధ్యత ప్రతీ ఒక్క ప్రజా ప్రతినిధులు, నాయకులు పై ఉన్నదని తెలిపారు. అలానే రానున్న కాలంలో పార్టీ విస్తృతంగా కార్యక్రమాలను నిర్వహించనున్న నేపథ్యంలో మన పురపాలక సంఘం ప్రతీ వార్డు నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా చూడాలని అందుకు నాయకులు అంతా కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలతో మమేకమై వాటిని పార్టీకి మరింత చేరువ చేసేలా ప్రతీ ఒక్కరూ కూడా పని చేయాలని ఎమ్మెల్యే నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో ఏఒక్కారూ కూడా అలసత్వం వహించరాదని, ఒకవేళ ఏవరైనా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిన యెడల తానే ఆ వార్డులో చూసుకోవాల్సి వస్తుందని ఎక్కడా కూడా నిర్లక్ష్యానికి, అలస్యానికి తావు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై కలదని తెలుపుతూ వచ్చే 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకోవల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై కలదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వైస్ చైర్మన్ యిందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఏ ఏం సి వైస్ చైర్మన్ వానపల్లి. శంకరరావు, 30 వార్డుల కౌన్సిలర్ సభ్యులు, ఇంచార్జీలు, సచివాలయం కన్వీనర్ సభ్యులు పాల్గొన్నారు.

గొట్టివలస వద్ద ఏనుగుల గుంపు

విశాలాంధ్ర-బెలగాం/గరుగుబిల్లి : గరుగుబిల్లి మండలం గొట్టివలస గ్రామం వద్ద ఏడు ఏనుగుల గుంపు ఉందని జిల్లా అటవీ అధికారి జిఎపి ప్రసూన తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత పది రోజులుగా గొట్టివలస వద్ద ఏడు ఏనుగుల గుంపు ఉందని, కొద్ది రోజుల్లో ఇతర ప్రాంతానికి వెళ్లే అవకాశం ఉందని అన్నారు. గొట్టివలస, దాలివలస, ఉద్దవోలు, శివ్వాం, కొత్తూరు, కోట్నాన రామినాయుడు వలస, ఉల్లిభద్ర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ఒంటరి ఏనుగు హరి తోటపల్లి బ్యారేజ్ బేక్ వాటర్ వద్ద ఉందని తెలిపారు. చుట్టు ప్రక్కల గ్రామాలు - జియ్యమ్మవలస మండలం బాసంగి, వెంకటరాజుపురం, కొమరాడ మండలం పాత నిమ్మలపాడు, పాత బిత్రపాడు, కళ్లికోట, పాత దుగ్గి, గుణానపురం., పార్వతీపురం మండలం పాత మార్కొండపుట్టి, నవిరి, గరుగుబిల్లి మండలం ఎర్రన్న గుడి, కోట్నాన రామినాయుడు వలస గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. రాత్రి వేళల్లో, వేకువ జామున ఆయా ప్రాంతాలలో ప్రజలు సంచరించరాదని సూచించారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ నిరంతరం చేస్తున్నారని అన్నారు. ఏనుగుల సంచారంపై నిర్దిష్ట సమాచారం ఉంటే అందించాలని కోరారు. గొట్టివలసలో పంట నష్టం, ఏనుగుల సమాచార వివరాలు ఉంటే పార్వతీపురం బీట్ ఆఫీసర్ కృష్ణ (8790418198), ట్రాకర్ చంద్రశేఖర్ (9398452958) కు సంప్రదించవచ్చని తెలిపారు.

పెదంకలాంలో మహిళలకు దుస్తులు, ఆర్థిక సాయం అందజేత

ఉదారతను చాటుకున్న ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెదంకలాం గ్రామాన్ని శనివారం రాత్రి సందర్శించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు తన సొంతఖర్చులతో సమకూర్చిన చీరలను గ్రామమహిళలందరికీ పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో తాను పదవీ బాధ్యతలు స్వీకరించిన సమయంలో తనకు వచ్చిన జీతాన్ని ప్రజలకోసం ఖర్చు చేయడం జరుగుతుందని నాడు చెప్పిన మాట ప్రకారం నియోజకవర్గములోగల పేద మహిళలకు గత నాలుగున్నర ఏళ్లుగా ప్రతీఏడాది కూడా బట్టలను పెట్టడంతో పాటు మహిళలకు ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. మీరంతా బాగుండాలని, మీసంతోషమే మా సంతోషంగా భావిస్తూ తనకు తోచిన సహాయాన్ని అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటుఎంపీపీ బలగ రవనమ్మ శ్రీరాములు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ వెంపలి గురురాజు, స్థానిక సర్పంచ్లు బలగ శ్రీనివాసరావు, గునుపూరు అన్నంనాయుడు, వైసీపీ నాయకులు రెడ్డిఅప్పల నాయుడు, ఎలక్ట్రికల్ యూనియన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బలగ సాయి కృష్ణ, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కోరన్న-మంగన్న వర్ధంతిలను జయప్రదం చేయండి : సీపీఐ

విశాలాంధ్ర-కురుపాం: ఈనెల 31న గుమ్మలక్ష్మీపురం బిఎస్‌ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించే కోరన్న మంగన్న ల వర్థంతి సభకు భారీ గా తరలి వచ్చి జయప్రదం చేయాలని జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి తోట జీవన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.సూరయ్య కోరారు. కురుపాం లో, జిల్లా సమితి సభ్యులు పువ్వల ప్రసాదు లక్ష్మణరావుతో కలిసి మీడి యా సమావేశంలో మాట్లాడుతూ, దోపిడీ పోవాలని, పాలేరు వ్యవస్థ రద్దుచేయాలని, భూములన్ని గిరిజ నులకే చెందాలని 1967లో భారత కమ్యూనిస్టు పార్టీ మొండింఖల్లో బహిరంగ సభకు బయలు దేరుతున్న గిరిజనులను పీ లేవుడి లో షావుకారు సాంబన్న కాంగ్రెస్ గూండాలు అమాయకులను గిరిజనులను అడ్డగించి దాడులు చేసి కోరాన్నను చాటుగా తుపాకితో కాల్చి, కోరన్నను పెద్ద బండరాయితో తలపై మోదీ చంపడం జరిగింది. కోరన్న మంగన్న ఆత్మ బలిదానం శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాటానికి ఊపిరిలూదింది, కోరన్న బంగాళా తదనంతరము గ్రామ సభల పేరుతో గిరిజన రైతాంగ ఉద్యమం గూడెం గూడెంలోకి వ్యాపించిందన్నారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయులైన వెంపటాపు సత్యము ఆదిభట్ల కైలాసము ఆ ఉద్యమాన్ని తీవ్రతరం చేయ డమైనది కుల మతం తేడా లేకుండా అనేకమంది యువకులు తన శక్తి యుక్తులన్నీ ధార పోశారన్నారు. సంవత్సరాల పాటు జరిగిన శ్రీకాకుళం రైతాంగ గిరిజన పోరాటం అనేకమంది ఆత్మ బలిదానంతో విజయవంతం అయింది. ఈ పోరాటం సందర్భంగా 384 మందిని కమ్యూనిస్టులనే ముద్రతో చేతులు వెనక్కి కట్టి ఎన్కౌంటర్ చేశారని, 448మంది ఐదు సంవ త్సరాల నుండి ఏడు సంవత్సరాల వరకు జైలు జీవితం అనుభవించారు శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాటంలో ఒక మైలు రాయిగా పార్వతీపురం కుట్ర కేసు ప్రధానమైనది సీపీఐ ఆధ్వర్యంలో నడిచిన చారిత్రాత్మకమైన శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాటం గిరిజనులకు అనేకమైన విజయాలు హక్కులు సాధించిందని, పాలేరుల వ్యవస్థ సమూలంగా రద్దయి దోపిడి నశించిందన్నారు. అడవి కొండ పోరంబోకు భూములన్నీ కూడా గిరిజనులకే పంచబడ్డాయి తద్వారా గిరిజన చట్టాలు పగడ్బందీన అమలు చేయడం వెనక కమ్యూనిస్టుల పోరాటం ఉందన్నారు ఇట్లాంటి పోరాటాలవారసత్వం గల గిరిజన ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడవలసిన అవసరం ఉందని ,గిరిజనుల కోసం తొలితరం అమరవీరులైన కోరన్న మంగన్నల స్ఫూర్తితో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలనికోరారు. గిరిజన సమస్యలు... పరిష్కారాలు" అన్న పేరుతో జరుగుతున్న గుమ్మ లక్ష్మీపురం లో బి ఎస్ ఆర్ కల్యాణమండపం లో జరుగు వర్ధంతి సభకుముఖ్య వక్తలు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కే.రామకృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జీ.ఈశ్వరయ్య, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు కామ్రేడ్ పీ.కామేశ్వరరావు ప్రసంగించనున్నారు, ఈ వర్ధంతి సభకు గిరిజన ప్రజానికమందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు,

ఘనంగా ఐటిడిఎలో వాల్మీకీ మహర్షి జయంతి

విశాలాంధ్ర-సీతంపేట:ఐటిడిఎ ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో వాల్మీకీ మహర్షి జయంతిని ఐటిడిఏ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఐటిడిఎ ఏపీవో వై.రోసిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఒక గొప్ప కవివర్యులు అని కొనియాడారు ఆయన ఎన్నో గొప్ప గొప్ప విశేషమైన కవితలు రచించి ఎందరో మహానుభావులకు ఆదర్శప్రాయంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీ మంగవేణి, ఏఎంవో కోటిబాబు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి కి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఘన నివాళులు

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా పోలీస్ కార్యాలయంలో శని వారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలను వేసి జిల్లాఎస్పీ విక్రాంత్ పాటిల్ నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రామాయణకర్త వాల్మీకి బోయవాడిగా పుట్టి మహర్షిగా రూపాంతరం చెంది ఆదికవిగా గౌరవించబడ్డారని కొనియాడారు. ఉన్నతమైన ఆదర్శభావాలను బోధించే మధుర కావ్యం రామాయణమని, అటువంటి గొప్ప కావ్యాన్ని రచించి యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా సమాజానికి అందించిన మహోన్నత వ్యక్తి వాల్మీకని తెలిపారు. ఆయన ప్రబోధించిన ఆశయాలను, పవిత్రమైన ఆలోచనలను ప్రతిఒక్కరూ జ్ఞప్తిచేసుకోవాలని, స్వార్థచింతన, నాది, నేను అనే దురాశ నుంచి విముక్తి పొందడమే మనం ఇచ్చే నిజమైన నివాళ్లులన్నారు. ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని, రామాయణం స్ఫూర్తితో కుటుంబ మరియు మానవతా విలువలను పెంపొందించుకొని ధర్మబద్ధంగా జీవించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లాఅదనపు ఎస్పీ డాక్టరు దిలీప్ కిరణ్,ఎస్బీసిఐ లక్ష్మణ రావు , ఆర్ఐ లు , డిపిఓలోని వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ..

నేటినుంచి సాంస్కృతిక సంబరాలు

విజయనగర ఉత్సవాలకు సర్వం సిద్ధం
ఉదయం ర్యాలీతో ఉత్సవాలకు శ్రీకారం
అమ్మవారి సిరిమానోత్సవానికి చురుగ్గా ఏర్పాట్లు

విశాలాంధ్ర-విజయనగరం : విద్యల రాజధాని విజయనగరంలో సాంస్కృతిక సంబరానికి సర్వం సిద్ధమయ్యింది. ఆదివారం నుంచి మూడు రోజులపాటు విజయనగర ఉత్సవాలు కనువిందు చేయనున్నాయి. మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలను పరిరక్షించుకోవడం, నేటితరానికి వాటి గొప్పదనాన్ని వివరించడమే లక్ష్యంగా, వేదికలు వివిధ ప్రదర్శనలకు సిద్దమ య్యాయి. ఉదయం 9 గంటలకు ప్రారంభోత్సవ ర్యాలీతో, ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. పదికి పైగా వేదికల్లో కనులకు ఇంపుగా, వీనుల విందుగా వివిధ ప్రదర్శలను ఏర్పాటు చేశారు.

ఉత్సవ వేదికలుః

ఆదివారం ఉదయం 9 గంటలకు పైడితల్లి అమ్మవారి ఆలయం నుంచి గురజాడ కళాక్షేత్రం వరకు వందలాదిమంది కళాకారులు, జానపద కళారూపాలతో నిర్వహించే ప్రారంభ ర్యాలీతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. ఇక్కడ జరిగే ప్రారంభ సభలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారు. మధ్యాహ్నం నుంచి ఇక్కడ ఏకపాత్రాభినయాలు, సాంఘిక నాటిక ప్రదర్శనలు జరుగుతాయి. ఆనందగజపతి ఆడిటోరియంలో సంగీత, నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో పద్యపఠనం, అవధానంతోపాటు, హరికథలు, బుర్రకథల ప్రదర్శన ఉంటుంది. మహారాజా సంగీత, నృత్య కళాశాలలో ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేశారు. కోటలో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తారు. చారిత్రక బొంకుల దిబ్బలో ప్రఖ్యాత సురభి నాటకాల ప్రదర్శన రాత్రి 7 గంటలకు ఏర్పాటు చేశారు. ఎప్పటిలాగే కోట వద్ద రాత్రి 8 గంటలు నుంచి పులివేషాల ప్రదర్శన కనువిందు చేయనుంది. కోట ముందు భాగంలో అన్నమయ్య గానామృతం వీనులవిందు చేయనుంది. లయన్స్ కమ్యూనిటీ హాలులో జానపద కళారూపాలు ప్రదర్శిస్తారు. అయోధ్యా మైదానంలో డాగ్‌షో, పెట్‌షో నిర్వహిస్తారు. రింగురోడ్డు భాష్యం స్కూలువద్ద ఆనందోబ్రహ్మ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుంది. రాజీవ్ క్రీడా ప్రాంగణంలో ఇప్పటికే క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. బాలాజీ జంక్షన్ సమీపంలో లోయర్ ట్యాంకుబండ్ రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన అఖిలభారత డ్వాక్రా బజార్ ఈ ఏడాది ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. 29,30 తేదీల్లో జరిగే విజయనగరం ఉత్సవాల ఏర్పాట్లు దాదాపు పూర్తి కాగా, 31న జరిగే పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి మరోవైపు ఏర్పాట్లు చకచకా నిర్వహిస్తున్నారు. సోమవారం తొలేళ్ల ఉత్సవం, మంగళవారం సిరిమానోత్సవానికి చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. విజయనగరం ఉత్సవాలు, సిరిమాను సంబరానికి ఉత్తరాంధ్ర జిల్లాలనుంచే కాకుండా, ఒడిషా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలనుంచి కూడా లక్షలాదిమంది తరలిరానున్నారు. సుమారు 100 ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. యాత్రీకులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేశారు. మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాలకు అనుగుణంగా, డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపికా పాటిల్ ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

వేదికల వారీగా కార్యక్రమాల వివరాలు:

ప్రారంభోత్సవ ర్యాలీ

29.10.2023: అమ్మవారి గుడి నుండి ఉ. 9.00 గంటలకు సుమారు 8 వేల మంది పుర ప్రముఖులు, స్వంచంద సంస్థలు, విద్యార్థులచే గురజాడా కళా భారతి వరకు వివిధ కళారూపాలతో ప్రారంభ ర్యాలీ. అనంతరం ఉత్సవాల ప్రారంభోత్సవ సభా కార్యక్రమం

జానపద కళారూపాల ప్రదర్శన

29.10.2023 మరియు 30.10.2023 ఉ.10.00 నుండి రాత్రి 9.00 గంటలకు జానపద కళారూపాల ప్రదర్శన, కర్రసాము, పులివేషం, తప్పెట గుళ్ళు గుళ్లు, ధింసా, రేలారే బృందం ప్రదర్శన

సురభి పౌరాణిక నాటక ప్రదర్శనలు:

కోట ఎదురుగా బొంకులదిబ్బ గ్రౌండ్: ప్రత్యేక సురభి నాటక ప్రదర్శనలు, 29.10.2023: మాయా బజారు పౌరాణిక నాటకం, 30.10.2023: భక్త ప్రహ్లాద భక్త పారవశ్యం, 31.10.2023: బాలనాగమ్మ జానపద నాటకం

అన్నమయ్య గానామృతం:

30.10.2023: సా. 6.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కోట ముందు ప్రాంతంలో టి.టి.డి. అన్నమాచార్య ప్రోజెక్టు ఆస్తాన గాయకులు శ్రీ గురజాడ మధుసూధనరావు గారిచే అన్నమయ్య గానామృతం

పులివేషాలు :

30.10.2023: రాత్రి 8.00 గంటల నుండి కోట ముందు ప్రాంతంలో పులివేషముల పోటీలు, 31.10.2023: కోట ముందు ప్రాంతంలో సిరిమాను ఉత్సవం తరువాత పులివేషాల పోటీల ఫైనల్స్

సాహిత్య కార్యక్రమాలు:

లేడీస్ రిక్రియోషన్ వెల్ ఫేర్ క్లబ్ లో ఉ.10.00 గంటల నుండి రాత్రి 9.00 గంటకు వరకు సాహిత్య కార్యక్రమాలు, 29.10.2023: శతాధిక కవి సమ్మేళం, సాహిత్య గోష్ఠి, 30.10.2023: అష్టావధానం, కవనవిజయం, వాణి విజయం

ఫల పుష్ప ప్రదర్శన :

29.10.2023: ఉ.10.00 గంటల నుండి రాత్రి 9.00 గంటకు వరకు సంగీత కళాశాలలో ఫల పుష్ప ప్రదర్శన, 1) ప్రెస్ ఎగ్జాటిక్ ఫ్లవర్ పాట్స్ 2) డ్రై ఫ్లవర్ పాట్స్ 3) వెజిటబుల్ కార్వింగ్ 4) సైకత శిల్పం 5) ఫ్లోరల్ ఫోకల్ పాయింట్స్, ఇన్సైడ్ 6) సెల్ఫీపాయింట్ మరియు పోకల్ పాయింట్స్ విత్ ఫ్లవర్స్ అవుట్ సైడ్ 7) టోపియారీస్ 8) సీజనల్ ఫ్లవర్, లిలియమ్స్, డచ్ రోజెస్, క్రిసాంతిమమ్, ఓర్చిడ్స్,అంతురియం, కార్నేషన్స్, ఆల్ స్టోయిమిరియ, లిల్లీ, లిమోనియం, జిప్సోఫిల్లా మొదలైనవి. పూలు వినియోగించడం జరుగు తుంది. 30.10.2023: ఉ.10.00 గంటల నుండి రాత్రి 9.00 గంటకు వరకు సంగీత కళా శాలలో పుష్ప ఫల ప్రద ర్శన, 1) ప్రెస్ ఎగ్జాటిక్ ఫ్లవర్ పాట్స్ 2) డ్రై ఫ్లవర్ పాట్స్ 3) వెజిటబుల్ కార్వింగ్ 4) సాండ్ స్కాల్ పిక్చర్ 5) ఫ్లోరల్ పాకల్ పాయింట్స్, ఇన్సైడ్ 6) సెల్ఫీపాయింట్ మరియు పోకల్ పాయింట్స్ విత్ ఫ్లవర్స్ అవుట్ సైడ్ 7) టాప్ ఫియారియర్స్ 8) సీజనల్ ఫ్లవర్, పాంట్స్ ఫ్లవర్స్ యూజిడ్ (లిలిమ్స్, డంచ్ రోజెన్, క్రిసాంతిమమ్, ఓర్చిడ్స్,అంతురియం, కార్నేషన్స్, ఆల్ స్టోయి మిరియ, కాళ్లలిల్లీ, లిమోనియం, జిప్సోపిల్లా మొదలైనవి.

పెట్‌షో, బర్డ్స్ షో :

: 24 రకాల బ్రీడ్ డాగ్ షో, పెట్ షో, బర్డ్ షో, పుంగనూరు ఆవులు

మ్యూజికల్ నైట్ :

30-10-2023: అయోధ్య మైదానంలో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రుబెన్స్ మ్యూజిక్ నైట్, అనూప్ రుబెన్స్, సింగర్స్ లిప్సిక, సునీత, నాటు నాటు ఫేం రాహుల్ సిప్లిగంజ్, యాంకర్ శ్యామల, బులెట్ బండి ఫేం మోహన భోగరాజు, జబర్దస్త్ రాంప్రసాద్ కామిడీ షో, ఇండియాస్ గాట్ టాలెంట్ ఫేమ్ ప్రిన్స్ డాన్స్ ట్రూప్, ఒరిస్సా డాన్స్, సిద్దార్థ మహిళా కళాశాల విద్యార్థుల డ్రమ్స్ డాన్స్ తదితరకార్యక్రమాలు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు:

29.10.2023 మరియు 30.10.2023 మహరాజా కోటలో ఉ.10.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు సైన్స్ ఫేర్, స్టాంప్స్, కోయిన్ మరియు కరెన్సీ ఎగ్జిబిషన్, ఆర్ట్ గేలరీ, క్రాఫ్ట్ గేలరీ, బుక్ ఫేర్, హిస్టారికల్ మరియు హెరిటేజ్, ఎగ్జిబిషన్, లైవ్ ఆర్ట్ మరియు నెయిల్ ఆర్ట్స్

క్రీడా పోటీలు :

29.10.2023: మరియు రాజీవ్ క్రీడా ప్రాంగణంలో క్రీడా పోటీలు: ఉ.10.00 గంటలకు బెలూన్ల ప్రదర్శన, కైట్ ఫెస్టివల్, 30.10.2023: ఉ. 10.00 గంటలకు మార్షల్ ఆర్ట్స్, సా. 5.00 గంటలకు కరాటే, రెజ్లింగ్, తైక్వండో, సా.4.00 గంటల నుండి రా.8.00 కబాడీ, వాలీబాల్, షెటిల్, సా. 4.00 గంటలకు కబాడీ, కర్రసాము, సంగిడిరాళ్ళు

బాణా సంచా :

31.10.2023: రాజీవ్ క్రీడా ప్రాంగణంలో రాత్రి 8.00 గంటలకు మెరిమిట్లు కొలిపే బాణా సంచా

జాతీయ డ్వాక్రా బజార్ :

సరస్ జాతీయ స్థాయి ఎక్జిబిషన్: మాన్సాస్ గ్రౌండ్ వద్ద 28-10-23 నుండి 8-11-23 వరకు: సమారు 250 స్టాల్స్ ఏర్పాటు.

పైడితల్లమ్మ జాతరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పైడితల్లమ్మ జాతరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్లు ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి పండగ జాతర దృష్ట్యా ప్రత్యేక బస్ లు విజయనగరం శ్రీకాకుళం మరియు మన్యం జిల్లాల నుండి దాదాపు 100 బస్ లు నడుపుతున్నామన్నారు అదే విధంగా అన్ని ఆర్టీసీ బస్సు డిపోల వద్ద ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. విజయనగరం ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకడా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు . సాధారణ చార్జి తో నడిచే ఈ ప్రత్యేక బస్ ల సౌకర్యాన్ని వినియోగించుకుని భక్తులు ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు పొందాలని సూచించారు.

ఈ నెల 29, 30, 31 తేదీల్లో ఉత్సవాలకు విస్తృత బందోబస్తు
జిల్లా ఎస్పీ ఎం.దీపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా కేంద్రంలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో జరిగే ఉత్సవాలు, శ్రీ పైడితల్లి అమ్మవారి తొలేళ్లు, సిరిమానోత్సవంకు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలు, పండగ కార్యక్రమాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 2015మందితో భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లుగా తెలిపారు. అదే విధంగా పట్టణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాలు, డైవర్షన్ ప్రాంతాలను వివరించి, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ట్రాఫిక్ డిఎస్పీ డి. విశ్వనాథ్, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, సిఐలు బి.వెంకటరావు, ఈ.నర్సింహ మూర్తి, జే.మురళి మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి
విజయనగరం అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని అక్టోబరు 28న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ మాట్లాడుతూ - శ్రీరాముడు జీవిత చరిత్రను రామాయణంను మహా కావ్యంగా వ్రాసిన మహానుభావుడన్నారు. రామాయణం సనాతన భారతీయ సామాజిక ధర్మానికి ప్రతీకగా నిలిచిందన్నారు. రామాయణం వంటి మహా కావ్యాన్ని మనకు ప్రసాదించిన మహర్షి వాల్మీకి ఆలోచనలను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జయంతి వేడుకలకు హాజరైన పోలీసు అధికారులు, సిబ్బందికి అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ సూచించారు. ఈ జయంతి వేడుకల్లో ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఆర్ఐలు ఎన్. గోపాల నాయుడు, రమణమూర్తి, డిసిఆర్బి ఎస్ఐ వాసుదేవ్, ఆర్ఎస్ఐలు శ్రీనివాసరావు, రామకృష్ణ, ప్రసాద్, నీలిమ, నారాయణరావు, కేశవరావు, రాంబాబు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టారు : కిమిడి

విశాలాంధ్ర-చీపురుపల్లి: తప్పు చేయకపోయినా కేవలం వ్యక్తిగత కక్షతోనే టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్టు చేసి, అక్రమంగా 50రోజులుగా జైల్లో పెట్టారని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం చీపురుపల్లిలో "బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్క రూపాయి కూడా అవినీతి చేయలేదని గుర్తు చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలుసునని.. వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని తెలిపారు. మరలా చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ఆయనకు మనమంతా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ అరాచక ప్రభుత్వ ఆగడాలను ఊరూరా తీసుకెళ్లాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని, అడ్డదారుల్లోనైనా గెలిచేందుకు కుట్రలు పన్నుతోందని తెలిపారు. ఓటర్ల జాబితా పై దృష్టి సారించాలని, నకిలీ ఓట్లకు చెక్ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో పైల బలరాం, రౌతు కామునాయుడు, తిరుమలరాజు కిరణ్ కుమార్ రాజు, తాడ్డె సన్యాసి నాయుడు, సారేపాక సురేష్ బాబు,రెడ్డి గోవింద,యజ్జి పరపు సత్యం,ముల్లు రమణ, పెందుర్తి సింహాచలం,మహంతి అప్పలనాయుడు, మండల చంటి,పిళ్ళా అప్పలనాయుడు,శనపతి శ్రీనివాస రావు, అరతి సాహు,సబ్బి సోనియా తదితరులు పాల్గొన్నారు.

సత్యరామ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : కళాశాల విద్య స్థాయి లో ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని ముందుకు సాగాలని వక్తలన్నారు. కళాశాల లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులు కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్, శ్రీనివాస జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మూర్తి మాట్లాడుతూ సీనియర్, జూనియర్ బేధభావం లేకుండా అంతా కలిసి విద్యా లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి, లలిత గీతాల నృత్యలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పెరుమాళి పెన్ స్కూల్ ను పరిశీలించిన ఎంఈఓ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో పెరుమాళి పెన్ స్కూల్ ను పరిశీలించిన ఎంఈఓ జే.తిర్నాధరావు.ఎస్ ఈ ఏ ఎస్ సర్వే టెస్ట్ ల నిర్వహించు తీరును మరియు టీచర్స్ సర్వేను పరిశీలించి తగిన సూచనలు తెలియజేశారు. అలా గే డీ.జీ వలస స్కూల్ ను పరిశిలించి స్కూల్ అశెంబ్లీ ను , టాయిలెట్స్ ను ,రికార్డ్స్ , వర్క్ బుక్స్ ను మరియు తదితర అంశాలను పరిశీలించారు. ...

గుమ్మలక్ష్మీపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: స్థానిక పంచాయితీ ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరాణికి స్థానిక సర్పంచ్ బోతాడ. గౌరీశంకర్‌రావు, డిప్యూటీ తాసిల్దార్, సాల్మన్‌రాజు, వైస్ ఎంపిపి శేఖర్, పర్యవేక్షించారు. సచివాలయం సిబ్బంధి వాలంటీర్ల ముందుస్తు సర్వేలు సమా చారంతో వైద్య దిబిరంలో రోగులు బారులు తీరారు. వీరికి వైద్య సిబ్బంధి బి.పి., షుగర్, తధిత ప్రాధమిక పరీక్షలు చేశారు. అనంతరం ప్రత్యేక జనరల్ వైద్య నిపుణులు ఇ. శిరీష, ఎం. బుద్దేశ్వర రావు అభిలాష్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను మెరుగైన వైద్యం కోరకు తరలించారు. వైద్యులు సలహామేరకు ఉచ్చిత మందులు పంపిణి చేసారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంధి, వైద్య సిబ్బంధి, వాలంటీర్లు, రోగులకు సేవకు అందించారు. అంగన్‌వాడీ సిబ్బంది అంగన్‌వాడీలో అందజేసిన పౌష్టిక ఆహారం స్టాల్స్ రూపంలో ప్రదర్శించారు.

బాబుతో నేను కార్యక్రమానికి అపూర్వ ఆదరణ
మాజీ ఎమ్మెల్సీ అరుకు పార్లమెంట్ పోలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి

విశాలాంధ్ర-పాచిపెంట: బాబుతో నేను కార్యక్రమానికి గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అపూర్వ ఆదరణ లభిస్తుందని మాజీ ఎమ్మెల్సీ అరకు పార్లమెంట్ పోలెట్బు బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలో గల కొత్తవలస గ్రామంలో శనివారం సాయంత్రం బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు జరిగిన అన్యాయంపై వివరించారు 14 సంవత్సరాలుపాటు ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించిన చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి 74 ఏళ్ళు వయసున్న చంద్రబాబును జైల్లో పెట్టారని వివరించారు. ఈ నాలుగున్నర ఏళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. అంతా ఆర్భాటాలు ప్రకటనలు తప్ప సంక్షేమ పాలన గాలికి వదిలారని మండిపడ్డారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రజల లో మంచి ఆదరణ లభిస్తుందని అది చూసి ఓర్వలేక సైకో ముఖ్య మంత్రి అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారని అన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ప్రజలంతా సైకో జగన్ చేస్తున్న అక్రమ కేసులు బనాయింపు విషయం తెలియజేసి ప్రజల మద్దతును మరింత కూడగట్టుకునేందుకు బాబుతో నేను కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి చేస్తున్న ఆగడాలకు అడ్డుకట్ట వేసి వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్ తెలుగుదేశం నాయకులు కొత్తల పోలినాయుడు ముఖి సూర్యనారాయణ గోర్ల సత్యం నాయుడు తో పాటు పటువురు మహిళలు యువకులు పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించారు.

ఉప ఖజానా అధికారి, విజయనగరం అర్బన్ కార్యాలయం చిరునామా మార్పు
జిల్లా ఖజానా, లెక్కల అధికారి ఆర్.ఎ.ఎస్. కుమార్

విశాలాంధ్ర-విజయనగరం : పట్టణంలోని తోటపాలెం వద్ద అద్దె భవనంలో ఉన్న ఉప ఖజానా కార్యాలయం విజయనగరం అర్బన్ ను కలెక్టర్ బంగాళా వెనుక గల దండుమారమ్మ కోవెల దారిలోని ప్రభుత్వ భవనం అయిన జిల్లా ఆర్థిక కార్యకలాపాల భవన సముదాయం (జిల్లా ఖజానా కార్యాలయ ప్రాంగణం) వద్దకు మార్చబడినదని జిల్లా ఖజానా, లెక్కల అధికారి ఆర్.ఎ.ఎస్. కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున పింఛన్ దారులు చిరునామా మార్పును గమనించవలసినదిగా విజ్ఞప్తి చేసారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

విశాలాంధ్ర-పార్వతీపురం: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు స్థానిక కలెక్టర్ కార్యా లయంలో ఘనంగా జరిగాయి. శనివారం వాల్మీకి మహర్షి జయంతి పురస్కరిం చుకొని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో వాల్మీకి చిత్ర పటానికి జాయింట్ కలెక్టర్ అర్.గోవింద రావు పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన తో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయసుకు పాటుపడిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని పేర్కొన్నారు. వాల్మీకి రచించిన రామాయణం నేటి తరానికి ఆదర్శంగా నిలిచిందని, తన రచన సాహిత్యంతో సమాజాన్ని చైతన్య పరచారని తెలిపారు. యువత మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో పయనించాలని పిలుపునిచ్చారు. రెండు పక్షులలో ఒకటి మరణించిన సందర్భంలో శోకం నుండి మొట్టమొదటి శ్లోకం మనకు అందించిన మహర్షి మన వాల్మీకి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకటరావు, బిసి సంక్షేమ, సాధికారిత అధికారి ఎస్ .కృష్ణ, కలెక్టర్ కార్యాలయ పరిపాలనా అధికారి ఉమా మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

టీకా నిర్వహణను బలోపేతం చేసే దిశగా వైద్యారోగ్యశాఖ చర్యలు

విశాలాంధ్ర-బెలగాం : వ్యాధినిరోధక టీకా నిర్వహణను బలోపేతం చేసే దిశగా వైద్యారోగ్యశాఖ చర్యలు చేపడుతున్నదని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ప్రస్తుతం ప్రవేశ పెట్టిన నూతన విధానాల వలన టీకా నిర్వహణను మరింత నిశితంగా పరిశీలించే వీలుందని తద్వారా పిల్లలు, గర్భిణీలకు పూర్తిస్థాయిలో టీకా జరిగేలా త్వరితగతిన పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఈ మేరకు ఆయన 22వ వార్డులో అంగన్వాడీ కేంద్రంలో వైద్య సిబ్బంది నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని శనివారం తనిఖీ చేశారు. ఆ పరిధిలో ఎంతమంది పిల్లలు, గర్భిణీ లకు టీకాలు వేయాల్సి ఉందని, వారి వివరాల నమోదును రికార్డుల్లో, టీకా కార్డులో పరిశీలించారు. పిల్లలకు టీకా వేస్తున్న తీరును ఆయన పరిశీలిచారు. టీకాల ఆవశ్యకత పై తల్లిదండ్రులకు వివరిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. అదేవిధంగా కొత్తగా ప్రవేశపెట్టిన యూవిన్ పోర్టల్ ను ఎఎన్ఎం హెల్త్ యాప్ లో పరిశీలించి, టీకా పూర్తైన వారి వివరాలు వెంటనే నమోదు చేయాలన్నారు. ఈ విధానంలో టీకా సర్టిఫికేట్ ను కూడా ఆన్లైన్ లో పొందవచ్చని అవసరమైన వారికి అందజేయాలన్నారు. అదేవిధంగా షెడ్యూల్ ప్రకారం టీకా కార్యక్రమాల నిర్వహణ జరుగుచున్నదా అని యూవిన్ పద్ధతి ద్వారా జిల్లా వ్యాప్తంగా మరింత నిశితంగా, సుల భంగా పర్యవేక్షణ చేసే వీలు కలిగిందన్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహనరావు అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్య పరిశీలన చేసి వారి బరువును స్వయంగా పరిశీలించి బరువు తక్కువగా గుర్తించిన పిల్లలకు పౌష్టికాహారం పూర్తి స్థాయిలో వినియోగించి వృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు పుష్ప, జయగౌడ్, ఎఎన్ఎంలు ఉమామహేశ్వరి, విజయ, అంగన్వాడీ సిబ్బంది వరలక్ష్మి, దేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నవంబరు 4,5 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు : ఆర్డీవో

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నవంబరు 4,5 డిసెంబరు 2,3 తేదీల్లో జరుగుతుందని రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు పార్వతీపురం నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి కె. హేమలత అన్నారు. ముసాయిదా ఓటరు జాబితా అనంతరం చేపట్టాల్సిన చర్యలు, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై ఆర్డిఓ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ నవంబరు 4,5., డిసెంబరు 2,3 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలన్నారు. ముసాయిదా ఓటరు జాబితాపై క్లైములు, అభ్యంతరాలను అక్టోబర్ 27 నుండి డిసెంబరు 9 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. డిసెంబరు 26 నాటికి వాటిని పరిష్కరించాలని, 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణ సిద్ధం అవుతుందని స్పష్టం చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం రోజుల్లో పోలింగ్ కేంద్రాలు వద్ద బూత్ స్థాయి అధికారులు ఉండాలని పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు వద్ద ఫారం-6, ఫారం-7, ఫారం - 8 అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఒకేసారి పెద్దఎత్తున ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించరాదని ఆమె తెలిపారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి అన్ని ప్రక్రియలు పూర్తి చేసి 2024 జనవరి 5న తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఆ మేరకు తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించి ఆదర్శంగా నిలవడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితాను బిఎల్ఓకు క్షుణ్ణంగా పరిశీలించి వాటిలో తప్పులు ఉంటే గమనించాలన్నారు. ముఖ్యంగా ఒకే ఇంటిలో పది కంటే ఎక్కువ ఓట్లు ఉండటం, జీరో డోర్ నంబర్లు ఉండటం గుర్తించాలని ఆదేశించారు. బిఎల్ఓలకు నిర్దేశించిన రిజిస్టరు పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో తాగు నీరు, విద్యుత్, ర్యాంప్ లు తదితర కనీస మౌలిక సదుపాయాలు ఉన్నవీ, లేనివీ పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

3.18 లక్షల ఎం.టి ధాన్యం దిగుబడి అంచనా
కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ధాన్యం దిగుబడుల అంచనాకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి మరియు నీటిపారుదల సలహా మండలి సమావేశాలు కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇ క్రాప్ సోషల్ ఆడిట్ చేసి ఎక్కడయినా ఇ క్రాప్ జరగకపోతే వెంటనే చేయించాలన్నారు. ఇ క్రాప్ జరగకపోతే వ్యవసాయ అధికారి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ కేంద్రాలు సిద్ధం చేయాలని, ఈ నెల 31 నాటికి సిబ్బంది నియామకం పూర్తి చేయాలని ఆదేశించారు. నవంబరు 1వ తేదీ నుండి సిబ్బంది శిక్షణ ప్రారంభం కావాలని అన్నారు. వాహనాలకు జిపిఎస్, కొనుగోలు కేంద్రాలలో పరికరాల పనితీరు పరిశీలించాలని ఆదేశించారు. గోనె సంచులు సిద్ధం చేయాలని సూచించారు. సిసిఆర్ సి కార్డుదారులకు పంట రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. సోమ, మంగళ వారాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్ మాట్లాడుతూ జిల్లాలో 1.68 లక్షల ఎకరాలలో వరి పంట వేయడం జరిగిందని, 3.18 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి అంచనా వేస్తున్నామని అన్నారు. నవంబరు చివరి వారం, డిసెంబరు మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని వివరించారు. 13 వేల ఎకరాల్లో పత్తి, 3380 ఎకరాల్లో రాగులు వేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా జలవనరుల శాఖ అధికారి ఆర్. అప్పల నాయుడు మాట్లాడుతూ జిల్లాలో జలవనరుల ప్రాజెక్టులు వివరాలు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సన్యాసి నాయుడు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ జె ఎల్ ఎన్ మూర్తి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డి పారి నాయుడు, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

విశాలాంధ్ర-గజపతినగరం : ముసాయిదా ఓటర్ల జాబితా ను గజపతినగరం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సాయంత్రం తాసిల్దార్ అరుణ కుమారి విడుదల చేశారు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు వచ్చేనెల 4 5 తేదీలలో పాటు డిసెంబర్ 2 3 తేదీల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

వాణిజ్య రహదారిని ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: నగరంలోని వాణిజ్య రహ దారైన రామారాయుడు రోడ్డును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన బీటీ రోడ్డు ను ఈరోజు ఆయన ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. రహదారి ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పూలమాలలతో అభినందించి, శాలువులతో సత్కరించారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి ప్రకాష్ మాట్లాడుతూ ఎంతోకాలంగా వాణిజ్య కేంద్రంగా ఉండే రామారాయుడు రోడ్డు గతుకులతో నిండి ఉండేదని అన్నారు. పరిస్థితిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ చూపారన్నారు. కోటి రూపాయలు వెచ్చించి రహదారి నిర్మించడం పట్ల వ్యాపార వర్గాలు వర్షాన్ని వ్యక్తం చేస్తున్నాయని చెప్పారు. వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు కేదార్ శెట్టి లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు వెంటనే రామారాయుడు రహదారిని ఏర్పాటు చేసిన ఘనత కోలగట్ల వీరభద్ర స్వామికి దక్కుతుందన్నారు. మరలా శాసనసభ్యులుగా ఇటువంటి వ్యక్తులనే గెలిపించాలని కోరారు. శంకుస్థాపన చేసిన 20 రోజుల్లోనే రహదారిని ఏర్పాటు చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి ,స్థానిక వైసిపి నాయకులు యడ్ల రాజేష్, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలను బెదిరిస్తే ముట్టడిస్తాం : అరుణ

విశాలాంధ్ర -గజపతి నగరం: సభలకు మహిళలను బెదిరించి తీసుకువెళ్తే ఆఫీసులను ముట్టడిస్తామని మాజీ మంత్రి, జన సేన నాయకురాలు పడాల అరుణ శనివారం గజపతి నగరం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రుల బస్సు యాత్ర తుస్సు యాత్ర గా మారిందని అన్నారు ఏమి సాధించారని బస్సు యాత్ర చేపడుతున్నారని ప్రశ్నించారు జనసేన పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి పదంలో నడుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాధ రావు పడాల శరత్చంద్ర తదితరులు పాల్గొన్నారు.

కెవికె ను సందర్శించిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి
సేవలు, అభివృద్ధిపై ఆరా

విశాలాంధ్ర-కురుపాం: మండలం లోని రస్తాకుంటుబాయి క్రృషీవిజ్ఞాన కేంద్రం ను ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు శనివారం సందర్శించారు. ఈసందర్భంగా కెవికె ప్రోగ్రాం అదికారి టి ఎస్ ఎస్ పాత్రో ప్రస్తుతం గిరిజన ప్రాంతాల్లో రైతులకు అందిస్తున్న సేవలు, రాయితీలపై అందిస్తున్న పథకాలు ,ఇతర కార్యక్రమాలు ,శిక్షణ ల గూర్చి వివరించారు. మేలు జాతి వంగడాలు ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగు బడి సాదించేందుకు రైతులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు.అనంతరం వివిధ పంటల నమూనా లు ,పండ్లు మొక్కలు పెంపకాలు ,పరిశీలించారు. ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ప్రకాష్, విహారి, తదితరులు పాల్గొన్నారు.

8న తెర్లాంలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండల పరిషత్ కార్యాల యం లో మండల ప్రజలకు ఎంపీడీఓ ఎస్ రామకృష్ణ ముఖ్య సూచన మేరకు తేదీ 08.11.2023 బుధవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించబడుతుంది. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విజయనగరం జిల్లా కలెక్టర్ హాజరుకానున్నారు. కావున ఇదివరకు ఎవరి కైనా సమస్యలు దీర్ఘకాలికంగా పరిష్కారం కాని వాటిని పరిశీలన చేయుదుదురు కావున పరిష్కారం కోసం వచ్చిన వారు సంబంధిత ధ్రువపత్రాలు తీసుకువచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

50 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో చదువుతున్న 50 మంది దివ్యాంగ మరియు తల్లిదండ్రులు లేని విద్యార్థులకు బూసాయవలస గ్రామానికి చెందిన కేతిరెడ్డి తిరుపతి, సునంద దంపతు లు వారి కుమారుడు యక్షిత్ పుట్టినరోజు సందర్భంగా విద్యా సామాగ్రిని హెచ్ ఎం దత్తి సత్యన్నారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు పాఠశాలకు దాతలు సహకరించటం అభినందించదగ్గ విషయమని,పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు శంకరరావు, సత్యన్నారాయణ, సంధ్య,విజయ పాల్గొన్నారు.

బస్సు యాత్ర చూసి వారికి భయం ... : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గజపతినగరం: మంత్రుల సామాజిక బస్సు యాత్ర చూసి తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ నేతలకు భయం పట్టుకుందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు శనివారం లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం వైసిపి తోనే సాధ్యపడుతుందని అన్నారు అన్ని వర్గాల ప్రజల సహకారంతో సభ విజయవంతం అయ్యిందన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బూడి వెంకటరావు బెల్లాన తినాధరావు నారాయణమూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణ సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఓటరు జాబితా సవరణ సక్రమంగా నిర్వహించాలని తహశీల్దార్ డి ధర్మరాజు అన్నారు. నెల్లిమర్ల ఐకెపి కార్యాల యంలో మండలానికి చెందిన బిఎల్ఓలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటరు జాబితాలో డిసెంబరు 9వరకూ చేర్పులు, మార్పులు, తొలగింపులు చేపట్టాలని వెల్లడించారు. ఆయా పోలింగ్ స్టేషన్ లో లేని ఓటర్లను తొలగించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువతకు ఓటరుగా నమోదు చేయాలని సూచించారు.

శ్రీదుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శ్రీశరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఎస్.కోట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శ్రీదుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మహా అన్నదానం విజయవంతం అయ్యింది. వేలాదిమంది భక్తులకు దాత శ్రీగణేష్ జ్యుయలర్స్ అధినేత శ్రీను, వారి కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, శ్రీ దుర్గాదేవి కమిటీ అధ్యక్ష, కార్యదర్శి కేవీఎస్ రామరాజు, మళ్ల రామకృష్ణ, సభ్యులు జెర్రిపోతుల ఉమ, పెనగంటి గంగరాజు, వాకాడ చినబాబు, ఎ.మురళి, షేక్ ముక్తుమ్, షేక్ మొహిద్దీన్, కోన రమణ, శేఖర్, సూరిబాబు, కరణం వెంకటరావు, పెనగంటి వేణు తదితరులు భోజనాలు వడ్డించారు. అమ్మవారి భోజన ప్రసాదాలను అయ్యప్పస్వామి మాలధారణలో ఉన్న స్వాములు, భక్తులు స్వీకరించారు.

ఆప్కాస్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆప్కాస్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రదర్శనలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా సిఐటియు కోశాధికారి గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో పార్వతీపురం మున్సిపల్ పర్మినెంట్ ఆప్కాస్ విధానం కార్మికులచే మున్సిపల్ ఆఫీసు నుండి నాలుగు రోడ్లు కూడలి వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో మా ప్రభుత్వం రాగానే ఆరు నెలల్లో అందరినీ పర్మినెంట్ చేస్తామని వాగ్దానం చేశారు ఇంతవరకు అమలు చేయలేదు కావున ఆప్కాస్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పర్మినెంట్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో నాగవంశం శంకర్రావు చీపురుపల్లి సింహాచలం మామిడి శివ నాగవంశం శివ గంగరాజు గంగయ్యులు శివప్రసాద్ ఆనంద్ పరిమితి హరి జలగడుగుల శాంతి ఇప్పలమ్మ పాపులమ్మ మరి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో కీ- పర్ఫార్మెన్స్- ఇండికేటర్ ఆడిట్

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయుడుపేట గురుకుల పాఠశాల లో శనివారం కీ- పర్ఫార్మెన్స్ ఇండికేటర్ ఆడిట్ నిర్వహించారు.పాఠశాలలో 5 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు పాఠాలు భోదించే టీచర్స్ రికార్డ్స్, టీచింగ్ డైరీలు టీచర్స్ లెర్నింగ్ మెటీరియల్ పరిశీలించారు. కమిటీ వారు ఇంటర్మీడియట్, టెన్త్ విద్యార్థి లుతో మాటలాడుతూ ముఖ్యమైన ప్రశ్నలపై ప్రాక్టీస్ చెయ్యాలన్నారు. రీడింగ్, రైటింగ్ స్కిల్స్ అందరికీ రావాలన్నారు. టీచర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్, టెన్త్ స్టూడెంట్స్ కి పరీక్షలో 100 శాతం ఎలా సాధించాలో మెలుకువలు తెలిపారు. పబ్లిక్ స్టూడెంట్స్ చదువులో వెనక బడిన స్టూడెంట్స్ అందరికీ ఈవెనింగ్ స్టడీ ఏర్పాటు చేయాలని సూచించారు. డిసిఒ పద్మజ ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి అకడమిక్ మానిటరింగ్ పై సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టీ.ఎం.ఫ్లోరెన్స్ వైస్ ప్రిన్సిపల్ ఉషా రాణి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కమిటీ లో పాలకొండ ప్రిన్సిపల్ బుచ్చి రాజు,చీపురుపల్లి ప్రిన్సపల్ రాణీశ్రీ ఇంగ్లీష్ జూనియర్ అధ్యాపకులు కే యం పి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నేర సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మాసాంతపు నేర సమీక్షా సమావేశంను శనివారం నిర్వహించారు. జిల్లాలో నమోదైన, దర్యాప్తులోఉన్న నేరాల కేసులను సమీక్షించారు . పెండింగ్ లో ఉన్న గ్రేవ్ కేసులు, ఎన్‌డిపిఎస్ కేసులు, ఐటి యాక్ట్ కేసులు, మహిళల మీద జరిగే అన్యాయాలు ,ప్రాపర్టీ దొంగతనాలు వంటి కేసుల వివరాలను రీజన్ వైజ్ గా విశ్లేషించి వాటి దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల మీద సమీక్ష నిర్వహించి తగు నిర్దేశాలు జారీచేసారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేకచర్యలు చేపట్టి, రోడ్డు భద్రతా నియమాలపై వినూత్న రీతిలో అవగాహన కల్పించి వాహన తనిఖీలు చేపట్టాలని, డ్రంకెన్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలని, సైబర్ నేరాలపై దృష్టి సారించి అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈనేర సమీక్ష సమావేశంలో హత్య కేసులో ముద్దాయిలకు కఠిన శిక్ష పడేలా కృషి చేసిన పాచిపెంట కోర్టు కానిస్టేబుల్ రామ్మోహన్, కంప్యూటర్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ వి. రాంబాబు (మక్కువ పి.ఎస్)ఎం.సుజాత ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ (సీతానగరం పిఎస్) ఎ.శివకుమార్ కానిస్టేబుల్, (పాలకొండ పిఎస్) లకు విధినిర్వహణలో ప్రతిభ కనబరచినందుకుగాను ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈనేర సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ డాక్టరు ఓ . దిలీప్ కిరణ్,దిశా డిఎస్పీ ఎస్.ఆర్.హర్షిత , పాలకొండ సబ్ డివిజన్ డిఎస్పీ జి.వి. కృష్ణారావు, ఎస్సి ఎస్టి సెల్ డిఎస్పి జి .మురళీధర్, ఎస్బి సిఐ సిఎచ్. లక్ష్మణరావు , డి.సి.ఆర్.బి. సిఐ ఎన్వి . ప్రభాకరరావు, జిల్లాలోని సిఐలు , ఎస్ఐలు,పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

పెదభోగిలి-1 సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-సీతానగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలఆరోగ్యంకోసం, రోగులబాధలు నివారణకోసం అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంవరమని, దీనికి అన్నిసచివాలయంలలో,గ్రామాల్లో అనూహ్య స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే అలజింగి.జోగారావు తెలిపారు.శనివారంనాడు మండలంలోని పెదభోగిలి - 1గ్రామసచివాలయంలో జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్థానిక ప్రాధమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన సందర్శన చేశారు. శిబిరంవద్ద ఏర్పాటుచేసిన కౌంటర్ల ద్వారా అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.సీతానగరం, పెదభోగిలి గ్రామాలకు చెందిన 500మందికి పైగా రోగులకు వైద్యసేవలు అందించామని వైద్యులు తెలిపారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య వైద్యశిబిరంలో సీతానగరం, పెదంకలం పిహెచ్ సి వైద్యులు,శిరీష,ఉషారాణి రాధాకాంత్,ప్రభుతేజా, స్పెషలిస్టు వైద్యులు,దుర్గాప్రసాద్,సాగరిక,జగదీష్ లు తనిఖీలు నిర్వహించి మందులను అందజేశారు.కొంతమందిని పెద్ద ఆసుపత్రులకు రిఫర్ కూడా చేశారు.104సిబ్బంది ప్రసాద్ ,ఈశ్వర రావులు కూడా పాల్గొని సేవలు అందించారు .అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేయగా ఐసిడీఎస్ పిఓ సుగుణ, సూపర్ వైజర్ పూర్ణిమలు పాల్గొని దీనివల్ల కలిగే ఉపయోగాలు వివరించారు.పోషకాహార విలువలు కలిగిన ఆహార పదా ర్థాలు ఎక్కువగా వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జడ్పీటీసీ మామిడి బాబ్జి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, పరిపాలన అధికారి ప్రసాద్,ఎంఈఓలు సూరి దేముదు,వెంకటరమణ, ఆర్ ఐ శ్రీనివాసరావు,సిహెచ్ఓ ఎస్వీరమణ, హెచ్ వి భవానీ, హెచ్ఎస్ శర్మ, సర్పంచ్ తేరేజమ్మగరికయ్య,ఎంపీటీసీలు బురిడి కుసుమకుమారి సూర్యనారాయణ, సురగాల గౌరీకిరణ్, పిఏసిఎస్ ప్రెసిడెంట్ కూర్మారావు, ఆర్వీ పార్థసారథి, సురేష్, రమేష్, సచివాలయం సిబ్బంది ఈఓ వెంకటరావు, కార్యదర్శి సుధారాణి, విఆర్ఓలు సింహాచలం, కుమార్ జూనియర్ అసిస్టెంట్ రమేష్ అలేఖ్యా,సుమతి,నాగమణి,భారతి, సుదీర్, పార్వతి, సంతోష్,జానకి, కర్ణ, కుమారి, సింహాచలమమ్మ, సంధ్య, సునీత, గేదెలశ్రీనివాసరావు, స్వర్ణలత, బాలకృష్ణ, అప్పయ్య, రామకృష్ణ, లక్ష్మణ,స్వర్ణ, పల్లవి, దివ్యగాయత్రి, సంతోష్ కుమార్, గౌతమి తదితర్లు పాల్గొన్నారు.

శ్రీదత్త సాయి మందిరం 18వ వార్సికోత్సవ మహోత్సవం

విశాలాంధ్ర-చీపురుపల్లి: శ్రీ దత్త సాయి మందిరం 18వ వార్సికోత్సవ మహోత్సవం సందర్భముగా చీపురుపల్లి రుంకాన వీధిలో గల శ్రీ దత్త సాయి మందిరంలో ఉదయం 5.00 గం. ల నుండి రాత్రి 10.00 గం.ల వరకు ప్రత్యేక కార్యక్రమాలు, పూజలు రాత్రి 09.00 గం.లు వరకు జరిగాయి. మందిరి సేవకులు సుంకరి వెంకటరావు, చీపురుపల్లి సీనియర్ ఫోటో గ్రాఫర్ (వెంకట సాయి) దత్త సాయి ఆహ్వాన భక్తిగీతాలతో స్వాగతం పలుకగా అర్చకులు బి.హెచ్.వి.ఆర్. మూర్తి శర్మ, వి.వి. రవిశర్మ ప్రత్యేక నక్షిత్ర హారతితో సాయం కాల దూపు అరతి కార్యక్రమం తరువాత ఆహ్వానితులు దాతలు కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద, సుధారాణి సాయి నందిని, లక్ష్మి ప్రసన్నలకు స్వాగతం పలికారు. ప్రత్యేక ఆహ్వానితులు మిసెస్ ఉత్తరాంధ్ర,2023 ఇండియా ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విజేత కొణతాల భాగ్యలక్ష్మి సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులు తరపున నిత్యం బాబా అరతులు పాడే మళ్ళా జోష్యల కృష్ణవేణి పంతులు కలిపి ఇప్పిలి గోవింద కుటుంబ సభ్యులకు దత్త సాయి బాబా వారి చిత్ర పఠాన్ని బహుకరించారు. అర్చకులు ఇప్పిలి గోవిందని కుటుంబ సభ్య లను సన్మానించారు. కార్యక్రమంలో మందిరి సేవాసభ్యులు భక్తులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులు కాలువలో పూడికలు తొలగింపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోటలోని గొల్లపాకలు ప్రాంత నివాసితుల వినతి మేరకు స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి జుత్తాడ హారిక తమ సిబ్బందిని గొల్లపాకలు ప్రాంతానికి పరిశీలన నిమిత్తం పంపించారు. మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ జ్యోత్స్న జమీమా, సచివాలయం ఆరోగ్య కార్యదర్శి షేక్ నూర్జహాన్ , ఆశా వర్కర్లు ఈ తనిఖీ బృందంలో ఉన్నారు. వీరి నివేదిక ఆధారంగా స్పందించిన పంచాయితీ కార్యనిర్వహణాధికారి కన్నబాబు పారిశుధ్య సిబ్బందిచే శనివారం కాలువలో పూడికలను కొంతమేరకు తొలగింపజేసారు. అయితే ఇంకా గొర్రెల పెంటలను తొలగించాల్సి ఉంది. జనావాసాల మధ్య గొర్రెల మందలు ఉంచుతున్నారన్న ఫిర్యాదుపై స్పందించిన తహశీల్దార్ డి.శ్రీనివాసరావు ఫిర్యాదుదారులతో చర్చించిన అనంతరము రెవెన్యూ ఇన్స్పెక్టర్ అప్పల రాజుకు వెంటనే గొర్రెల మందలను జనావాసాల నుండి తొలగించే చర్యలను చేపట్టాలని సూచించారు. అవసరమైతే కఠిన చర్యలు చేపట్టాలన్నారు. తహశీల్దార్ సానుకూల స్పందనపై ఫిర్యాదుదారులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-బెలగాం: చీమలమందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. సీతానగరం మండల కేంద్రానికి చెందిన ముమ్మిడివరపు కొండమ్మ కొండమ్మకు వివాహమై 9 సంవత్సరాల అయినది. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శనివారం ఉదయం విపరీతమైన కడుపునొప్పి రావడంతో నొప్పి భరించలేక మనస్తాపం చెంది చనిపోవాలని ఉద్దేశంతో ఇంట్లో ఉన్న చీమల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన ఆమె తల్లి కుటుంబీకులకు తెలపగా కొండమ్మ తమ్ముడు ప్రసాద్ మోటార్ సైకిల్ పై పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకొని రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్ట్ పోలీసులు వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.

9 మద్యం సీసాలతోఒకరిపై కేసు నమోదు

విశాలాంధ్ర-బొబ్బిలి: స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్, బాడంగి మండలం పరిధిలో గల పినపెంకి గ్రామానికి కి చెందిన బొనకల సత్యంను మద్యం సీసాలు అమ్ముతుండగా పట్టుకుని వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్ మాట్లాడుతూ అక్రమంగా మద్యం సీసాలు మరియు నాటుసారాలు విక్రయిస్తే 9440902372 కు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడుల్లో సెబ్, ఎస్.ఐ. చిన్నంనాయుడు, సిబ్బంది చంద్ర ప్రసాద్, ఆదినారాయణ, కళ్యాణి లు పాల్గొన్నారు.

వెలుగు కార్యాలయానికి సొంతభవనం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-సీతానగరం: మండల ఇందిరా కాంతి పథకం వెలుగు కార్యాలయంకు సొంత భవనం మంజూరు చేయాలని వెలుగు ఏపిఎం రెడ్డి శ్రీరాములు నాయుడు మండల మహిళా సమైఖ్య అధ్యక్షులు గొడబ ప్రమీలలు ఎమ్మెల్యేఅలజింగి జోగారావును కోరారు.శనివారం వెలుగు సిబ్బంది అంతా కలిసికట్టుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు వెళ్లి వినతి పత్రంను అందజేశారు. ప్రస్తుతం స్వంత కార్యాలయం లేకపోవడంతో అద్దె భవనంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. సొంత భవనంకు స్థలము, నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో సిసి ఎల్ కోటేశ్వరరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు..

డ్వాక్రా ఉత్పత్తులను ఆదరించాలి : మంత్రి బొత్స

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: డ్వాక్రా మహిళల ఉత్పత్తులను ఆదరించి ప్రోత్సహించాలని మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. నగరంలోని దిగువ ట్యాంక్‌బండ్ రోడ్డులో ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రా బజార్ ను మంత్రి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 250కి పైగా స్టాల్స్ ఇక్కడ ఏర్పాటవుతున్నాయని, మహిళలకు అవసరమైన వస్త్రాలు, హస్తకళాకృతులు, తినుబండారాలు, గృహాలంకరణ వస్తువులు సహా ఎన్నో రకాల వస్తువులు ఇక్కడ లభ్యమ వుతాయని, నగర జిల్లా ప్రజలు దీన్ని వినియోగించు కోవాలన్నారు. ఇప్పటికే 150 స్టాల్స్ ఏర్పాటయ్యాయని, మిగిలినవి కూడా ఆదివారం ఉదయానికి ఏర్పాటవుతున్నట్టు చెప్పారు. డి.సి.సి.బి., ఆప్కాబ్ స్టాల్స్‌ను ప్రారంభించడంతో పాటు అన్ని స్టాళ్లను సందర్శించి ఆయా మహిళలతో మంత్రి మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, నగర మేయర్ వి.విజయలక్ష్మి, డి.ఆర్.డి.ఏ. పీడీ కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.

ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్

విశాలాంధ్ర-వేపాడ: ఉత్తరాంధ్ర జిల్లాల మాలమహానాడు అధ్యక్షులు గొల్ల ఈశ్వరరావు మండలంలోని కుమ్మపల్లి ఎస్సీ కాలనీలో పేరుకు పోయిన పలు సమస్యలపై ఈ నెల 25న కలెక్టర్ నాగలక్ష్మికి చేసిన ఫిర్యాదుపై ఆమె యుద్ధప్రాతిపదికన స్పందించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజి సమస్య, సీసీ రోడ్డుపై మురికినీటి నిల్వ, విద్యుత్ స్తంభాల సమస్య, బోరుబావుల వద్ద నీటినిల్వ వంటి సమస్యలు ఏళ్ల తరబడి పీడిస్తున్నప్పటికి అధికారులు పట్టించుకోలేదని, గతంలో ఎంపీడీఓ పట్నాయక్ కూడా సమస్యలను గుర్తించినప్పటికి పట్టించు కోలేదని గొల్ల ఈశ్వరరావు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ కుమ్మపల్లి ఎస్సీ కాలనీలో గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంపై నివేదిక సమర్పించాలని ఆదేశించిన నేపథ్యంలో శనివారం మండల పంచాయతీ విస్తరణ అధికారి జి ఉమ, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈఈ దేవి, మండల సర్వేయర్ అప్పలనాయుడు, రెవిన్యూ ఇనెస్పెక్టర్ రామలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మూర్తి, సచివాల యం సిబ్బంది ఎస్సీ కాలనీని సందర్శించి సమస్యలను గుర్తించారు. కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని అధికారులు వెల్లడించారు. పరిశీల నలో వారి వెంట ఫిర్యాదు దారుడు గొల్ల ఈశ్వరరావు, కాలనీ యువత, పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు : జేసీ గోవిందరావు

విశాలాంధ్ర-బెలగాం : పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ అర్. గోవిందరావు తెలిపారు. పత్తి పంట సాగుచేసిన ఏ ఒక్క రైతు నష్టపోకుండా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు విక్రయించేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన పత్తి పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మౌళిక సదుపాయాలు మేరకు కొన్ని ప్రాంతాలలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సాలూరు మార్కెట్ యార్డ్ లోని ప్రస్తుతం జిన్నింగ్ మిల్లులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. నవంబర్ 1వ తేదీ నుంచి సమీపంలోని రైతు భరోసా కేంద్రాలలో రైతులు వారి పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. జిల్లాలోని సుమారు 13,106 ఎకరాల్లో పత్తి పంట సాగు చేయగా ఎకరాకు ఆరు క్వింటాలు చొప్పున 78 వేల క్వింటాళ్ల దిగుబడి అంచనా వేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన నిబంధనల మేరకు క్వింటాకు కనీస మద్దతు ధర రూ.7,020 గా ఉందని, ఆ ధరకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే అధిక ధర మార్కెట్ లో లభిస్తే విక్రయించుకోవచ్చని అన్నారు. మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించి రైతు నష్టపోకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రదేశాలకు దళారులు, మధ్యవర్తులు వస్తే చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏ ఒక్క పత్తి రైతు నష్టపోకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మేలు చేకూర్చాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎటువంటి సందేహాలున్నా మొబైల్ నంబర్ 9182361390 కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా అగ్రిట్రేడ్ %ఒ% మార్కెటింగ్ అధికారి ఎల్. అశోక్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి కె. శ్రీనుబాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. శశికుమార్, సాలూరు, పాలకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీలు బి. భారతి, జి. స్రవంత్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. స్వామినాయుడు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి కె. రవి ప్రసాద్, జిన్నింగ్ మిల్లు యజమాని ఎస్. కన్నన్, సాలూరు ఎఎంసి సూపర్వైజర్ ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైసీపీ లక్ష్యం : ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండలం, పెదఖండేపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలన, గత తెలుగుదేశం పాలనా వ్యత్యాసాలు వివరించారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించటం, ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకొని అక్కడికి అక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ, నేరుగా ప్రజలతో కలసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఇంకా మెరుగైన పరిపాలన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమౌతుందని ప్రతి ఇంటికి వెళ్లి వారికి తెలియజేసి సీఎం పంపిన లేఖను అందజేశారు. మూడేళ్ళలో దేవుడి దయతో, మీ అందరి చల్లని చూపులతో మంచి చేసామని, ఇక ముందు కూడా మంచి చేస్తామని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ మూడేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలను, ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మళ్లీ సీఎం జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఆనాడు ప్రజా సంకల్ప పాదయాత్ర లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గడిచిన మూడేళ్ల కాలంలో కరోనా వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటూ సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కే దక్కిందని ఎమ్మెల్యే కడుబండి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, స్టేట్ ఫోక్స్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకట్రావు, జె.సి.ఎస్ మండల ఇంఛార్జి వాకాడ సతీష్, పెదకండేపల్లి రంభ వెంకటరమణ, మేరపు రెడ్డి చిన్నబాబు, ఎర్రపాటి గణేష్, కోరాది నారాయణరావు, మండల సతీష్, పెనుగంటి గంగ నాయుడు, మాడెం రామారావు, పాటూరి రమణ, అవతారం, బొబ్బిలి సన్యాసప్పుడు, ఎర్రపాటి రమణమూర్తి, ధర్మవరం అల్లు మహాలక్ష్మి నాయుడు, వెంకటరమణ పేట మంచిన శివకోటి, కదారి అప్పయ్య, ఎస్.కోట తలారి అనంత, ఆవాల కృష్ణ,పైడితల్లి, కొట్టం వెంకటరావు, మోపాడ కోటి మండల సోషల్ మీడియా కన్వీనర్ మామిడి బుజ్జి, కో కన్వీనర్ కదారి జయశంకర్ కొంతమంది కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు సర్పంచులు, ఎంపీటీసీలు, మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, మరియు, ముఖ్య నాయకులు, గ్రామ వాలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కు విశేష స్పందన

-ఎంపీపీ పద్మావతి -ఏకకాలంలో 674మందికి వైద్య సేవలు



విశాలాంధ్ర-కురుపాం: బియ్యాలవలస పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. శనివారం ఎంపీపీ శెట్టి పద్మావతి వైద్య శిభిరాన్ని ప్రారంభించగా నలుగురు వైద్య నిపుణులు డాక్టర్ సౌమినిప్రియా ,డాక్టర్ కిరణ్ ,డాక్టర్ లోకాభినయ్ ,డా సాయి ప్రసాద్ లబృందం శిభిరానికి వచ్చిన 674మంది కి పరీక్షలు నిర్వహించి ళమందులు పంపిణీ చేశారు. గర్భినీలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య వంతమైన ప్రసవానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అంగన్వాడీ ఆధ్వర్యంలో గర్భినీలకు సామూహిక సీమంతం నిర్వహించి పౌష్టికాహారం అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ శెట్టి పద్మావతి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో వైద్య సేవలు ఉండాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష రూపొం దించీ పటిష్టంగా అమ లు చేస్తున్నారనీ అన్ని వయస్సుల వారు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. గుమ్మడిగూడ, బియ్యాలవలస పంచాయతీలలో పన్నెండు గ్రామాల్లో ప్రజలు ఈ శిభిరానికి హాజరయ్యారు. జనరల్ ఫిజీషియన్ ,గైనకాలజిస్ట్ లు ప్రత్యేక తనిఖీ లు నిర్వహిం చారు. అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. బియ్యాలవలస సర్పంచ్ పువ్వుల. అజారి ,గుమ్మడి గూడ సర్పంచ్ శెట్టి. సురేష్ ,జిల్లా అదికార ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, పువ్వులవికాస్, బిడ్డిక. వెంకటరావులు పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శి అరుణ కుమారి ,రామచంద్రరావు, హెచ్ఎం ఉపేంద్ర, సచివాలయంలో సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్లలో పెరుగుతోన్న నూతన ఉత్తేజం

విశాలాంధ్ర-జామి: తెలుగుదేశం పార్టీకి ఒకప్పటి కంచుకోట అయిన ఎస్ కోట నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో మరోసారి జెండా ఎగుర వేయాలని టిడిపి తెలుగు తమ్ముళ్లు ఆరాట పడుతున్నారు. అందులో భాగంగా కొత్తవలసలో శనివారం ఏర్పాటు చేసిన నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశం తెలుగు తమ్ముళ్లలో మంచి జోష్ నింపింది. భారీ స్థాయిలో హాజరైన కార్యకర్తలు పార్టీ పట్ల తమ విధేయతను తెలియజేశారు. సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి నియోజ కవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చేసిన ప్రసంగం అందరిని మరింత ఉత్సాహపరిచింది. ఎంతో మంచి వ్యక్తిగా, సౌమ్యురాలుగా గుర్తింపు పొందిన కోళ్ల లలిత కుమారిను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చూస్తామని కార్యకర్తలు భరోసా ఇచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నియోజకవర్గ సమావేశం విజయవంతం కావడంతో టీడీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి



విశాలాంధ్ర-భోగాపురం: చిన్న పిల్లలమీద అఘాయిత్యాలు చేస్తే నిర్భయంగా ఫిర్యాదు చేయాలనీ సివిల్ జడ్జి లక్ష్మికుమారి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యం లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు శనివారం నందిగాం గ్రామంలో న్యాయ అవగాహన కార్య కమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగ పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.లక్ష్మి కుమారి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ప్రజలకు చట్టాల పట్ల కనీస అవగాహన కల్పిం చాలన్నారు. ఏ సమస్య వచ్చిన గ్రామా పెద్దల దగ్గర పరిష్కరించుకోవడం సమంజసమేనని, కానీ చిన్న పిల్లలమీద అఘాయిత్యాలు చేస్తే మాత్రం నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని అలాంటి వాటిని సహించబోమని హెచ్చరించారు. రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించడం కోసం లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని తద్వారా డబ్బు సమయం ఆదా అవుతుందన్నారు. ఎటువంటి పిర్యాదులు, వివాదములు లేని ఆదర్శ గ్రామమైన నందిగాం గ్రామ ప్రజలను, సర్పంచ్ గరే మురళి మోహన్ ను అభినందించారు. కార్యక్రమంలో చీఫ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కొండపల్లి సూర్యప్రకాష్, ఎంపిడిఓ అప్పలనాయుడు, ఎన్ ఐ కృష్ణమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు,నందిగాం గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

గొడియాడలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అప్పల నర్సయ్య

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం గొడియాడ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అప్పలనర్సయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనేది జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు . ఈ సందర్భంగా మెడికల్ కిట్స్ కళ్లద్దాలు పంపిణీ చేశారు. గొడియాడ గ్రామంలో నూతనంగా నిర్మించబడిన గ్రామ సచివాల యం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ప్రారంభించారు సరిహద్దు గ్రామమైన నీలావతిలో కూడా నూతనంగా నిర్మించెన గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీరుబండి హైమావతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరుబండి జైహింద్ కుమార్ జడ్పిటిసి సభ్యులు వర్రి నరసింహమూర్తి వైసీపీ సీనియర్ నాయకులు నారాయణమూర్తి రాజు ఎంపీడీవో భవాని తహసిల్దార్ నీలకంఠేశ్వర రెడ్డివివిధ గ్రామాల ఎంపిటిసిలు సర్పంచులు పాల్గొన్నారు.

రాస్తారోకో చేసిన ఇసుక ట్రాక్టర్ల యజమానులు, కూలీలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలం లోని సీతానగరం సువర్ణ ముఖినది వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను పట్టుతున్న, తరలిస్తున్న ఏడు ఇసుక ట్రాక్టర్లను పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకున్నట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు. తక్షణమే కేసు లు కూడా నమోదుచేసి జిల్లా అధికారులకు సమాచారాన్ని అందిం చినట్లు తెలిపారు. సీతానగరం గ్రామానికి చెందిన ట్రాక్టర్లు పట్టుకున్న సంగతి తెలుసుకున్న యజమానులు, కొంత మంది పెద్దలు,కూలీలు కలిసి పోలీస్‌స్టేషన్ వద్దకు విచ్చేశారు. ఎస్ఐ, సిబ్బందితో వాగ్వాదం చేశారు. అనంతరం స్థానిక హనుమాన్ కూడలి వద్ద ఐదు నిమిషాల పాటు యజమానులు, కూలీలు కలిసి రాస్తారోకో చేపట్టగా ఎస్ ఐ నీలకంఠం తన సిబ్బందితో కలిసి వారిని రోడ్డుపై నుండి పక్కకు జరిపి వాహనాల రాకపోకలను అంతరాయం లేకుండా చర్యలు తీసు కున్నారు.స్థానిక అవసరాలకు మట్టి, ఇసుకను తీసుకొని వెళ్తున్న సమయంలో కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ తమ ట్రాక్టర్లుపై పెట్టిన కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ నీలకంఠం తన సిబ్బందితో గొడవను సద్దుమణిగించారు. కార్యక్రమంలో ఇసుక యజమానులు, కూలీలు పాల్గొన్నారు.